# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 98 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 5-7 -2025 | వెల : .రూ. 5.00



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో తో సత్కారం

న్యూఢిల్లీ
భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు-అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మాణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు.

-మిగతా 2 లో

## రైతు సంక్షేమం పై
# చర్చిద్దాం రాండి



**ఢిల్లీలో ఉండే మోడి...గల్లీలో ఉండే కేడీ అయినా చర్చకు సిద్ధం**

- కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదే
- ఎల్బీ స్టేడియం సామాజిక న్యాయ సమరభేరి సభలో సీఎం రేవంత్

హైదరాబాద్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల -మిగతా 2 లో



## ఆత్మాభిమానం మాన ఆయుధం

- బ్రిటిష్ వారిని ఈ ఆయుధంతో గడగడలాండించిన అల్లూరి
- ఆయన జీవితం భావి తరాలకు స్ఫూర్తి కావాలి
- అల్లూరి జయంతి సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్ జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు వదిలారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్ళు ఎంతోమంది తమ ప్రాణాలు వదిలారు.. భారత స్వాభిమానం, తెలుగు రాష్ట్రాల్లోగుర్తుగా నిలిచిపోయారు.. అల్లూరి కేవలం పోరాట యోధుడే కాదు ప్రజలు కోసం అన్ని కోల్పోయిన నాయకుడు గుర్తుకు వస్తాడని అన్నారు. ఎలాంటి ఆయుధాలు -మిగతా 2 లో



## బీజేపీ జాతీయ అధ్యక్షురాలుగా
# మహిళా నేత?

- రేసులో ముగ్గురు సౌత్ నాయకులకే ఛాన్స్..!
- పరిశీలనలో నిర్మల సీతారామన్ పేరు
- దగ్గుబాటి పురందేశ్వరి, వనతి శ్రీనివాస్ పేర్లు కూడా

న్యూఢిల్లీ జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బీజేపీ పార్టీ పగ్గాలు దక్షిణాది మహిళలు చేపట్టనున్నారా?! అంటే.. అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాది మహిళలైన డి.పురంధరేశ్వరి, నిర్మలా సీతారామన్, వనతి శ్రీనివాసన్‌లకు కట్టబెట్టే పనిలో ఆ పార్టీ నేతలు ఆలోచిస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నిర్మలా సీతారమన్‌తో ఈ దిశగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఆమె తాజాగా జెపి నడ్డాతోనూ, బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌తోనూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో చర్చలు జరిపారు. ఇక పురంధరేశ్వరిని

-మిగతా 2 లో



# నిలకడగా కేసీఆర్ ఆరోగ్యం

- అత్యుత్తమ వైద్యం అందించాలని సీఎం ఆదేశం

హైదరాబాద్ జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్వల్ప అనారోగ్యంతో సోమాజీగూడలోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తాజాగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి వైద్యులు బులిటెన్ విడుదల చేశారు. కేసీఆర్ నీరసంగా ఉండటంతో ఈ సాయంత్రం ఆస్పత్రిలో చేరారు. ఆయన శరీరంలో బ్లడ్ షుగర్ అధికంగా, సోడియం మోతాదు తక్కువగా

-మిగతా 2 లో



హైదరాబాద్‌లో మాజీ సీఎం
## రోశయ్య విగ్రహం

లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే

హైదరాబాద్,
నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ -మిగతా 2 లో

## గ్రూపులు కడితే
# సహించబోము


**కాంగ్రెస్ నేతలకు మల్లికార్జున ఖర్గే హెచ్చరిక**

- మీనాక్షితో అంతా సమన్వయం చేసుకోవాలి
- పార్టీ వ్యవహారాలపై బయట మాట్లాడరాదు
- మంత్రుల సమన్వయ లోపంపై సీఎం అసహనం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనా నేతల చర్చ
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వాడీవేడీగా చర్చ

హైదరాబాద్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పార్టీలో అందరూ ఐక్యంగా ముందుకెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. కొత్తపాత తేడా వద్దని.. త్వరలో అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక ఎన్నికలపై గాంధీభవన్‌లో

-మిగతా 2 లో






## ప్రపంచ దేశాలకు కొత్త
## సుంకాల పై ట్రంప్ లేఖలు

- గడువుకన్నా ముందే నిర్ణయాల వెల్లడి


శ్వేతసౌధం జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల వివరాలతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆయా దేశాలకు లేఖలు రాస్తున్నారు. అమెరికాతో ఒప్పందాలకు జులై 9వరకు గడువు ఉన్నా, అంతకంటే ముందే కొత్త టారిఫ్ రేట్లను పేర్కొంటూ లేఖలు రాస్తున్నారు. శుక్రవారం నుంచి తమ వాణిజ్య -మిగతా 2 లో

# తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

- గతంలోనే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు

హైదరాబాద్,జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను

-మిగతా 2 లో



# రైతు సంక్షేమంపై చర్చిద్దాం రండి

(మొదటి తరువాయి)

ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది కాదని నిరూపించ గలరా అని సవాల్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. రైతుల కోసం 18 నెలల్లో రూ. 1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా కాళ్లు మొక్కి తప్పుకొంటా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. 'కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆత్మాభిమానం మాన ఆయుధం

(మొదటి తరువాయి)

లేని సమయంలో గిరిజనులను ఏకం చేసి బ్రిటిషర్లపై పోరాడిన వీరుడని అన్నారు. సాంస్కృతిక ఆత్మ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచుతుంది.. అల్లూరి పేరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశం మొత్తం గుర్తింపు ఉంది.. ఆడవుల నుంచి పుట్టిన పోరాటాలు ఇప్పటికీ గుర్తున్నాయి.. దశాబ్దాల పోరాటాలకు ఆయన మార్గదర్శనం చేశారు.. అడవుల్లో ఆయన పోరాటాలు బ్రిటిష్ వారిని వణికించాయి.. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలు ఎత్తాల్సి వచ్చింది అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆనాటి బ్రిటిష్ పాలకులు ఇక, గిరిజనులపై, వారి భూమి పై ఆంక్షలు విధించారని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గౌరవంగా జీవించుదామని అల్లూరి సీతారామరాజు పిలుపు ఇచ్చారు.. అల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేస్తుందని అన్నారు. జాతి నిర్మాణంలో గిరిజనుల పాత్ర మరువలేనిది.. ఆదివాసీలను సాధారణ జనజీవనంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉంది.. 50, 000లకు పైగా ఆదివాసీ గ్రూపులను ఏర్పాటు- చేశాం.. మొదటి సారి గిరిజన మహిళను రాష్ట్రపతి చేశాం.. అల్లూరి సీతారామరాజు సంకల్పాన్ని ప్రతి గ్రామం, ఇంటికి తీసుకుని వెళ్దామని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో క్షత్రియ సేవా సమితి భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాజ్‌నాథ్ మాట్లాడారు. గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు అనేక పోరాటాలు చేశారని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారితో ఆయన పోరాడారని గుర్తుచేశారు. భారత్ కోసం అల్లూరి సీతారామరాజు లాంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ ఇచ్చింది. అడవి నుంచి విప్లవం పుట్టించి బ్రిటిష్ వారిని గజగజలాడించిన వ్యక్తి అల్లూరి అన్నారు. గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో ఆధునిక ఆయుధాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి ఆయన. బానిసత్వంతో కాదు ఆత్మాభిమానంతో బతకాలనేది ఆయన నుంచి మనం నేర్చుకోవాలి. అడవి బిడ్డల కోసం అల్లూరి వీరోచిత పోరాటం చేశారు. ఆయన పుట్టిన గ్రామాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చి దిద్దుతున్నామని అని రాజ్‌నాథ్ అన్నారు. బాలికల చదువు కోసం పాఠశాల ల అభివృద్ధి జరుగుతుంది.. 108 సూర్య నమస్కారాలు కేవలం దేహం దారుఢ్యం కోసం కాదు.. మానసిక అభ్యున్నతికి ఉపయోగపడతాయి.. క్రమంగా అడవులు నక్సల్స్ కు అడ్డంగా మారాయి.. ఇప్పుడు నక్సల్స్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతున్నాయి.. ఆగస్టు 2026లోపే నక్సల్స్ ను తుడిచి పెట్టేస్తాం.. నక్సల్స్ చేతిలో బంధీగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతోంది.. వేగంగా గ్రోత్ కారిడార్ లుగా అభివృద్ధి చెందుతున్నాయి.. కనీసం నెట్వర్క్ లేకపోయేది.. టీ-వీలు, ల్యాప్ టాప్ లు, మొబైల్ టవల్ లు కూడా లేకుండాపోయాయి.. 8 వేల టవర్లను ప్రారంభించేం దుకు సిద్ధం గా ఉన్నాయని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పహెల్గామ్ లో దాడి తరువాత ఆపరేషన్ సింధూర్ తో ధైర్యం, ధర్మం, ఖర్మను పరిచయం చేశామని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పుకొచ్చారు. రామాయణంలో హనుమంతుడు చేసిన పనే ఇప్పుడు మనం చేశాం.. మనల్ని ఎవరు చంపారో వారిని మాత్రమే చంపాం.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే తగిన సమాధానం చెబుతాం.. న్యాయం అందిరికీ సమానంగా దక్కాలి.. హనుమాన్ స్పూర్తిగా 'ఆపరేషన్ సిందూర్' కొనసాగిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌తో పాటు- ప్రపంచానికి మనం బలమేంటో చూపించామన్నారు. పాక్ ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశాం తప్ప.. పౌరులను కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు షెకావత్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపులు కడితే సహించబోము

(మొదటి తరువాయి)

టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమైంది. తొలుత పాశమైలారం ఘటనపై నేతలు సంతాపం తెలిపారు. అనంతరం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలపై చర్చించారు. జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమాలపై సమాలోచనలు చేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన అంశాలపై బయట ఎలాంటి విమర్శలు చేయొద్దని.. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమన్వయం చేయాలని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై సీరియస్ అయ్యారు. నలుగు రైదుగురు గ్రూపులు కడితే భయపడతారు అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను రాహుల్ గాంధీ.. నేను పట్టించుకోమని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులపై మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా మంత్రులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని సీఎం వ్యాఖ్యానించారు. సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ కొత్త, పాత నేతల మధ్య సమన్వయం



లేదన్నారు. కొత్తగా వచ్చినవారు పాతవారితో కలిసి వెళ్తే పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కొవాలని దిశానిర్దేశర చేశారు. ఇన్‌చార్జీ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలన్నారు. పార్టీ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని హుకుం జారీ చేశారు. పార్టీ పదవులు భర్తీ చేయడంలో టీ-పీసీసీ చీఫ్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నరేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కేందప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని వ్యాఖ్యానించారు.

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడో టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలిపారు. తాను ఈ పురస్కారాన్ని 140 కోట్ల మంది భారతీయుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరపడ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురాతన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవేసుకుపోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

## నిలకడగా కేసీఆర్ ఆరోగ్యం

(మొదటి తరువాయి)

ఉన్నట్లు- ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పేర్కొన్నారు. మరోవైపు, కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. సోమాజీగూడ యశోద ఆస్పత్రి వైద్యులు, అధికారులతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు అత్యుత్తమ చికిత్స అందించాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని.. సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షురాలుగా మహిళా నేత?

(మొదటి తరువాయి)

ఆ పార్టీ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించి.. పి.వి.ఎన్‌కు కట్టబెట్టారు. దీంతో జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించే బరిలో పురంధర్వేశరి కూడా నిలిచారు. ఇటీవలి కాలంలో పురంధరేశ్వరి ఆపరేషన్ సిందూర్‌పై లండన్, ఫ్రాన్స్, జర్మనీ, యూరోపియన్ యూనియన్, ఇటలీ, డెన్మార్క్ దేశాలకు నేతృత్వం వహించారు. కాగా, తమిళనాడుకు చెందిన వనతి శ్రీనివాసన్ బిజెపిలో కీలక బాధ్యతలో ఉన్నారు. ఈమె బిజెపి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఈమె 2021లో అసెంబ్లీ ఎన్నికల్లో కోయంబత్తూరులో ప్రముఖ సినీ నటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) వ్యవస్థాపకుడు కమల్‌హాసన్‌ని ఓడించారు. 1993 నుంచి ఈమె బిజెపి పార్టీలో కొనసాగుతున్నారు. బిజెపి దక్షిణాదిలో బలం పెంచుకునే దిశగానే తమిళనాడుకు చెందిన నిర్మలా సీతారామన్, వనతి శ్రీనివాసన్‌లు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పురంధరేశ్వరిని పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

(మొదటి తరువాయి)

కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

## తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

(మొదటి తరువాయి)

నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్ఎస్ పార్టీ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చరించారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. అని హరీశ్‌రావు నినదించారు.

## ప్రపంచ దేశాలకు కొత్త సుంకాల పై ట్రంప్ లేఖలు

(మొదటి తరువాయి)

భాగస్వాములకు ఈ లేఖలను పంపుతామని ఆయన ప్రకటించారు. అమెరికాతో వాణిజ్యం చేయాలంటే సుంకాలు ఎంత చెల్లించాలన్న దానిపై ఆయా దేశాలకు లేఖలు పంపనున్నాం. శుక్రవారం నుంచి నుంచి రోజుకు 10 దేశాల చొప్పున వీటిని పంపిస్తాం" అని ఆయన విలేకరులకు చెప్పారు. టారిఫ్‌లపై ఉన్న డెడ్‌లైన్‌ను పొడిగించవచ్చు లేదా కుదించవచ్చు అని కూడా చెప్పుకొచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 2న ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్, చైనా సహా పలు దేశాలపై భారీగా సుంకాలు విధించారు. అనంతరం ఆయా దేశాలతో ఎగుమతులు, దిగుమతుల టారిఫ్‌లపై నిర్ణయం తీసుకోవడం, వాణిజ్య ఒప్పందం చేసుకోవడం కోసం 90 రోజుల పాటు గడువు (జులై 9వ తేదీ వరకు) విధిస్తూ సుంకాల అమలును తాత్కాలికంగా నిలిపివేశారు. కొనసాగుతున్న చర్చలు డెడ్‌లైన్‌లోగా అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకోకపోతే.. ఆయా దేశాలపై తమ ఇష్టానుసారం సుంకాలను విధిస్తామని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. ఈ క్రమంలోనే భారత్, చైనా, బ్రిటన్ వంటి దేశాలు అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చలు జరిపాయి. ఇప్పటికే కొన్ని కొలిక్కిరాగా.. భారత్‌తో చర్చలు కొనసాగుతున్నాయి. రెండు రోజుల్లోగా ఇరుదేశాల మధ్య మినీ ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. అటు చైనాతో ఒప్పందం కుదిరినట్టు ఇటీవల ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## 2025 జూలై 5, శనివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
దశమి: జూలై 4, తెల్లవారుజాము 2:05 నుండి జూలై 5, తెల్లవారుజాము 12:06 వరకు
ఏకాదశి: జూలై 5, తెల్లవారుజాము 12:06 నుండి జూలై 6, రాత్రి 10:25 వరకు
నక్షత్రం
స్వాతి: జూలై 4, ఉదయం 4:29 నుండి జూలై 5, ఉదయం 3:22 వరకు
విశాఖ: జూలై 5, ఉదయం 3:22 నుండి జూలై 6, ఉదయం 2:01 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:12 - 5:00
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:55 - 12:47
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 9:04 -10:41
యమగండం: మధ్యాహ్నం 1:56 - 3:33
దుర్ముహూర్తం: ఉదయం 7:32 - 8:24, మధ్యాహ్నం 12:47 %- 1:39
వర్జ్యం: మధ్యాహ్నం 12:08- 1:47

# ఖర్గే సభకు కాంగ్రెస్ శ్రేణులతో బయలుదేరిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నుంచి 3 వేల మంది కార్యకర్తలతో ర్యాలీ





హైదరాబాద్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న గ్రామ, పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ విజయవంతం చేయడానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ బయలుదేరింది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై సుమారు 3 వేల మంది కాంగ్రెస్ నాయకులు, డివిజన్, బ్లాక్, వార్డు, బూత్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పార్టీ బలోపేతానికి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సన్నద్ధం చేయడంలో ఈ సభ కీలకంగా నిలవనుందని నేతలు పేర్కొన్నారు.

# ప్యాంటు జేబులో పేలిన మొబైల్ ఫోన్

-అత్తాపూర్‌లో యువకుడికి తీవ్ర గాయాలు



రాజేంద్రనగర, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ సమీపంలో మొబైల్ ఫోన్ పేలిన ఘటన కలకలం రేపింది. పెయింటర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడు తన వివో ఫోన్‌ను ప్యాంటు జేబులో పెట్టుకుని బైక్‌పై వెళ్తుండగా, ఫోన్ ఒక్కసారిగా హీటెక్కి మంటలు రావడంతో వెంటనే జేబులో నుంచి బయటకు తీశాడు.అయితే అప్పటికే అతని తొడపై చర్మం తీవ్రంగా కాలిపోయింది. స్థానిక ఆసుపత్రికి తరలించిన శ్రీనివాస్‌కు చికిత్స అందించిన డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ప్రకారం, కాలిన భాగం చర్మం రెండో లేయర్ వరకు చేరుకుందని, వెంటనే స్పందించకపోతే కండరాల వరకు నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ఘటనపై టెక్ నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. ఫోన్ ఓవర్‌హీట్ అవుతున్నప్పుడు జేబులో పెట్టకుండా, చల్లటి ప్రదేశంలో ఉంచాలని సూచిస్తున్నారు.

# ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే రాములకు సతీ వియోగం

గుండెపోటుతో ముత్యాలమ్మ కన్నుమూత, బీఆర్ఎస్ నేతల సంతాపం

ఇబ్రహీంపట్నం, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములుకు సతీ వియోగం కలిగింది. ఆయన సతీమణి కొండిగారి ముత్యాలమ్మ గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ గురువారం అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ముత్యాలమ్మ ఆకస్మిక మృతి పట్ల రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం, శాంతి కలగాలని ఆకాంక్షించారు.

# వీర తెలంగాణ విప్లవ యోధుడికి ఘన నివాళి




దామరచర్ల, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా బొత్తలపాలేం గ్రామంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై, "తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్‌లుగా దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మబిక్షం నిలిచారు" అని పేర్కొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలేపల్లి వెంకయ్య, మంద శ్రీను, పాత కోటి వెంకటేశ్వర్లు, కొమ్రరాజు రాజు, వెంకట్, పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొణజేటి రోశయ్య జయంతి వేడుకలు

వాసవి ఇంటర్నేషనల్ శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం




కరీంనగర్, జూలై 4 (తెలంగాణ ఎక్స్‌ప్రెస్)
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని వాసవి ఇంటర్నేషనల్ శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ వైశ్య భవనంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల మునిందర్ ఆధ్వర్యంలో జోనల్ చైర్‌పర్సన్ పోకల లక్ష్మినారాయణ, కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి తోడుపునూరి విశ్వనాధం, తొడుపునూరి తిరుపతి, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ కైలాస నవీన్ తదితరులు పాల్గొన్నారు. వివిధ సంఘాల వైశ్య ప్రముఖులు రోశయ్య సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.


# నిరుద్యోగ జాక్ ముట్టడి పిలుపు నేపథ్యంలో బిఆర్ఎస్వి నేతల ముందస్తు అరెస్ట్



కరీంనగర్, జూలై 4(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
హైదరాబాద్ ముట్టడి పిలుపు నేపథ్యంలో కరీంనగర్ బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సహా ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్ రెడ్డి, చుక్క శ్రీనివాస్ తదితరులను టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా అరెస్ట్ చేశారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గ టీడీపీ సమీక్ష సమావేశం

-పార్టీ సంస్థాగత నిర్మాణానికి క్లస్టర్‌ల ఏర్పాటు పై చర్చ






హైదరాబాద్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పార్టీ కమిటీల నియామకంపై శుక్రవారం ఎన్‌టిఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమీక్ష సమావేశం నిర్వహించింది. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో భాగంగా క్లస్టర్‌ల ఏర్పాటు అంశంపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అధ్యక్షత వహించారు. "విభేదాలను పక్కనపెట్టి సమన్వయంతో పార్టీ కోసం పనిచేయాలి" అని నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరాన్ని ఐటీ, ఫార్మా రంగాల్లో అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత నారా చంద్రబాబు నాయుడిదేనని గుర్తుచేశారు. జినోమ్ వ్యాలీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా నగరానికి ప్రపంచ దిగ్గజ కంపెనీలు రావడానికి దోహదపడిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆదాయంలో 60 శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోందని, ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. సమావేశంలో పల్లారపు శ్రీనివాస్, పోలంపల్లి అశోక్, ఏబిఆర్ మోహన్ రావు, షేక్ ఆరిఫ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి పల్లిలో రైతు కమిషన్ పర్యటన

-ఆదర్శ రైతుల ఫారాల పరిశీలన, సాగు సమస్యలపై చర్చ



యాచారం, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని చౌదరి పల్లి గ్రామంలో రైతు కమిషన్ బృందం పర్యటించింది. చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, మెంబర్ సెక్రటరీ గోవిందు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. గ్రామంలోని ఆదర్శ రైతు కాశమల్ల వెంకట్రాములు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కమిషన్ బృందం, పట్టుపురుగుల పెంపకం చేపడుతున్న కాశమల్ల మల్లేష్ ఫారాన్ని సందర్శించింది. మల్బార్ సాగు లాభనష్టాలు, సాగు కాలం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి, మొండి గౌరెల్లి గ్రామంలో పుదీనా, మెంతికూర సాగు చేస్తున్న రైతులను కలసి, మార్కెట్ సమస్యలపై చర్చించారు. "స్థానికంగా మార్కెట్లు లేకపోవడం వల్ల నగరానికి వెళ్లాల్సి వస్తోంది" అని రైతులు కమిషన్‌కు వివరించారు.

# అందెల శ్రీరాములు యాదవ్‌కు భద్రత కల్పించాలి

-రోహింగ్యాల అనుమానాస్పద కదలికలపై బీజేపీ నేతల ఆందోళన



మహేశ్వరం, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌కు ప్రాణహాని ఉందని, ఆయనకు తక్షణ భద్రత కల్పించాలని రాష్ట్ర బీజేపీ ఓబీసీ నాయకుడు నారోజు కుమారస్వామి చారి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని, బాలాపూర్‌లో నివాసముంటున్న రోహింగ్యాల వద్దకు శ్రీరాములు వెళ్లి పరిశీలించారు. ఆధార్, సిమ్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉన్న రోహింగ్యాలపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో ధర్నా నిర్వహించి, సంబంధిత ముఠాపై పిర్యాదు చేశారు. శుక్రవారం ఉదయం శ్రీరాములు నివాసం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని ప్రశ్నించగా, అతను రోహింగ్యా అని ఒప్పుకున్నాడు. అతని వద్ద పెట్రోల్ బాటిల్, ఇనుప రాడ్లు ఉండటాన్ని గమనించి స్థానికులు అప్రమత్తమయ్యారు. పక్క రోడ్డుపై మరో నలుగురు రోహింగ్యాలు రెక్కీ నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి, వారిని అరెస్టు చేశారు. శ్రీరాములు చేస్తున్న పోరాటం కొంతమందికి నచ్చక, ఓటు బ్యాంకు ప్రభావం తగ్గుతుందన్న భయంతో ఈ దాడికి పాల్పడ్డారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహింగ్యాల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని, శ్రీరాములు యాదవ్‌కు తక్షణ భద్రత కల్పించాలని నారోజు కుమారస్వామి చారి ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

వాసవీ క్లబ్ శాతవాహన ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం



కరీంనగర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మాజీ సీఎం, గవర్నర్ కొణజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని వాసవీ క్లబ్ శాతవాహన ఆధ్వర్యంలో కరీంనగర్ వైశ్య భవనంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల మునిందర్ నేతృత్వంలో పోకల లక్ష్మినారాయణ, కొమురవెల్లి వెంకటేశం, తోడుపునూరి విశ్వనాధం, తొడుపునూరి తిరుపతి, కైలాస నవీన్ తదితరులు పాల్గొని రోశయ్య సేవలను స్మరించుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

# లక్కీడ్రా మోసం బట్టబయలు

**ఆర్కే ఎంటర్‌ప్రైజెస్ పేరుతో రూ.1.85 కోట్ల మోసం, ముగ్గురు అరెస్ట్**



**మిర్యాలగూడ, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్కే ఎంటర్‌ప్రైజెస్ పేరుతో మల్టీ లెవల్ సంస్థను స్థాపించి లక్కీ డ్రా పేరిట అమాయక ప్రజలను మోసం చేసిన ముగ్గురు నిందితులను మిర్యాలగూడ–Iటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.70 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కొమ్ము రమేష్, కొమ్ము కోటేశ్వరరావు, బచ్చలకూరి శ్రీను లు కాగా, 1000 చొప్పున 15 నెలలపాటు చెల్లిస్తే విలువైన బహుమతులు అందిస్తామని ప్రచారం చేశారు. ఎంపిక చేసిన ఏజెంట్లకు కమిషన్ ఆశ చూపి 2143 మంది సభ్యులను చేర్చుకుని రూ.1.85 కోట్ల వరకు వసూలు చేశారు. ఇందులో 50 లక్షలు లక్కీ డ్రా బహుమతుల రూపంలో ఖర్చు చేసి, మిగిలిన 1.36 కోట్లు తో ఇళ్ల దస్తావేజులు, ఫంక్షన్ హాల్ లీజు, ఖరీదైన వస్తువులు కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, నమ్మదగిన సమాచారం ఆధారంగా నిందితులను ఈదులగూడ చౌరస్తా వద్ద పట్టుకున్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, "ఇలాంటి మల్టీ లెవల్ సంస్థలు పూర్తిగా మోసపూరితమైనవే. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏజెంట్లుగా చేరినవారు కూడా నేరస్థులుగా పరిగణించబడతారు" అని హెచ్చరించారు. ఈ కేసును డీఎస్పీ రాజశేఖర రాజు ఆధ్వర్యంలో సీఐ మోతీరామ్, ఎస్ఐ సైదిరెడ్డి, కానిస్టేబుల్స్ శ్రీను, నర్సింహా, సైదులు, వీరబాబు, తమీజుద్దీన్, ప్రసాద్ తదితరులు ఛేదించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## వెల్దండ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యుత్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**–ఆమనగల్లు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 2.05 లక్షల రూపాయల సహాయం**



**ఆమనగల్లు, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రైవేటు విద్యుత్ కార్మికుడు నారామోని మల్లేష్ కుటుంబానికి విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు కలిసి 2,05,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు సబ్ డివిజన్ ఏడి బాలకృష్ణ, కడ్తాల్ ఏఈ నరేందర్, ఆమనగల్లు ఏఈ శంకర్ నాయక్, విద్యుత్ కార్మికులు నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశోక్, రాజశేఖర్, భానుప్రకాష్, మల్లేష్, శ్రీనివాసులు, మహేష్, మణికంఠ, మౌజం, అజీమ్, పురుషోత్తం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం- కెఎల్ఆర్

**–మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య**
**–మహేశ్వరంలో దండు కట్టిన కాంగ్రెస్ సైనికులు**
**–చలో ఎల్బీ స్టేడియం కార్యక్రమానికి కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు**



**మహేశ్వరం జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తో పాటు .. మరియు మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రమేష్, లోకేష్ రెడ్డి,రాష్ట్ర రాజధాని హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాక సందర్భంగా టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేలర్ ఆదేశాల మేరకు సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో..కాంగ్రెస్ పార్టీ ముఖ్య విభాగాలు, అదేవిధంగా ముఖ్య కార్యకర్తలు మల్లికార్జున ఖర్గే సభకు భారీ కేఎల్ఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిహెచ్ యాదయ్య నేతృత్వంలో ప్రదర్శనగా బయలుదేరడం విశేషం. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. దేశంలో రాజ్యాంగాన్ని రూపుమాపే విధంగా భారతీయ జనతా పార్టీ కుట్రలు పన్నుతోందని ఇందులో భాగంగానే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగిందని రాజన్న పై జరుగుతున్న కుట్రను ముక్తకంఠంతో నిలదీసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చుతారని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆరోపించారు. రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు బలపరచాలని అన్నారు. బీజేపీ పాలనలో దళిత, గిరిజన మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరిచి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరచడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ సమీకరణతో ముందుకు రావడం పట్ల ఆయా మండలాల అధ్యక్షులను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను, వివిధ విభాగాల నాయకులకు కార్యకర్తలకు ఎలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

## మల్లికార్జున ఖర్గేకీ నడికూడా శివ ఆధ్వర్యంలో.. ఘన స్వాగతం

**రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా..**
**మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లిన కార్యకర్తలు**




**మహేశ్వరం జులై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుండి మహేశ్వరం కె ఎల్ ఆర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు నడికుడా శివ ఆధ్వర్యంలో.. కార్యకర్తలు నాయకులు అభిమానులు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నికి మల్లికార్జున కరిగే వచ్చిన సందర్భంగా ప్రతి గ్రామాలలో నుండి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నడుకుడా శివ ఆధ్వర్యంలో.. తరలి వెళ్లడం జరిగింది

## అంగన్వాడి లో.. స్టేషనరీ పలకలు పంపిణీ చేసిన లావణ్య జగన్



**మహేశ్వరం,జులై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో.. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ పలకలు స్టేషనరీ పంపిణీ చేశారు అనంతరం చిన్నారులతో.. ఆప్యాయంగా మాట్లాడుతూ తల్లిదండ్రులను అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్. నాగమణి తో పాటు అండాలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ తొలి అమర వీరుడికి చేవెళ్లలో ఘన నివాళి

**దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలు శంకర్పల్లి చౌరస్తాలో**



**చేవెళ్ల, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని శంకర్పల్లి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, సంఘాల ప్రతినిధులు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షుడు కసిరే వెంకటేష్ మాట్లాడుతూ, "నిరంకుశత్వానికి ఎదిరి పోరాడిన దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర అస్తిత్వానికి పునాదిగా నిలిచింది. ఆయన త్యాగాన్ని గుర్తుంచుకుంటూ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు పునరంకితమవుదాం" అని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం 2023లో దొడ్డి కొమురయ్య జయంతి (ఏప్రిల్ 3), వర్ధంతి (జూలై 4)లను అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసిన విషయం గుర్తుచేశారు. రవీంద్ర భారతిలో జరిగిన అధికారిక జయంతి వేడుకలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దల ప్రభాకర్, నాయకులు పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీజేపీ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షుడు పత్తి మల్లేష్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు దండు సత్యం, ఎర్ర మల్లేష్, బుర్ర సాయినాథ్, ప్రధాన కార్యదర్శి తిరుమల కుమార్, సహాయ కార్యదర్శి కందాడ మల్లేష్, వెంకటేష్ గూడెపు, ప్రవీణ్ గొంగుపల్లి, రాఘవేందర్, మహేందర్, బీరయ్య, గాంధీ, పెద్దుల దయాకర్, రాములు, చీర శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలు విడుదల చేయాలి, పీఆర్సీ అమలు చేయాలి

**ఉపాధ్యాయ సమస్యలపై తపస్ పోరాటానికి సిద్ధం: రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ రావు**




**మంచాల, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తపస్ సభ్యత్వ అభియాన్‌లో భాగంగా మంచాల మండలంలోని పాఠశాలలను సందర్శించిన తపస్ రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హనుమంత్ రావు మాట్లాడుతూ, "పెండింగ్ డీఏలను విడుదల చేసి, పీఆర్సీ అమలు చేయాలి. మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూళ్ల సమస్యల పరిష్కారానికి తపస్ కట్టుబడి ఉంది" అని తెలిపారు. ఉపాధ్యాయుల మద్దతుతో ప్రభుత్వాన్ని నిలదీయడానికి తపస్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూజరి రమేశ, రావుల శివ కుమార్, మాధవరం రవీందర్ రావు, వెంకటేష్, బాలరాజ్, యాదగిరి, ఐలయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో ఘనంగా స్వామీ వివేకానంద వర్ధంతి



**జులై 04 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్)**
మియాపూర్ డివిజన్ లో ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ వద్ద స్వామి వివేకానంద వర్ధంతి జరిగింది, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వరరావు, రాచమల్ల భాస్కర్ గౌడ్, కొడాలి జాహ్నవి , ఎం.ఆర్.కె చౌదరి, చంద్రమోహన్ రెడ్డి, అబ్బూరి పరమేశ్వరరావు, రావిపాటి కోటేశ్వరరావు, కర్రి నాని, సురేంద్ర, సూది గుంట్ల శ్రీనివాస్, పెదపూడి రాజేష్, శేఖర్ యాదవ్, రాఘవేంద్రరావు, రాజేందర్ రెడ్డి , దప్పులపూడి వినోద్, మంచినేని తులసి, టిడిపి మియాపూర్ డివిజన్ కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ పోరాటానికి శాశ్వత స్ఫూర్తి

మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం



**మహేశ్వరం, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి. దత్తు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దత్తు నాయక్ మాట్లాడుతూ, "నూనూగు మీసాల యుక్తవయసులోనే తన ఉడుకు నెత్తురుతో నేల తల్లికి తిలకం దిద్దిన ధీరుడు దొడ్డి కొమురయ్య. అణచివేతలే తిరుగుబాటుకు పురుడు పోస్తాయనే నిదర్శనం ఆయన పోరాటం. సామాన్యులు త్యాగంతో అసామాన్యులుగా చరిత్రలో నిలిచే ఉదాహరణ" అని పేర్కొన్నారు. 1946 జూలై 4న జనగామ జిల్లా కడవెండి గ్రామంలో జరిగిన శాంతియుత నిరసన ర్యాలీలో, భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా గొడ్డలి భుజాన వేసుకుని ముందువరుసలో చేరిన కొమురయ్య విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గూండాల తుపాకీ కాల్పుల్లో అమరుడయ్యారు. ఆయన బలిదానం రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికింది. "కొమురయ్య పోరాటం కేవలం భూమి కోసం కాదు సామాజిక సమానత్వం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం. నేటికీ ఆయన త్యాగం యువతకు మార్గదర్శి. మతోన్మాదం, కుల వివక్ష, ఆర్థిక అసమానతలపై పోరాటాలకు ఆయన స్ఫూర్తి" అని దత్తు నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కర్రోల చంద్రయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏ. రాజు, సిపిఐ మండల కార్యదర్శి పి. దేవేంద్ర గౌడ్, మునగపాటి నవీన్, బాలయ్య, మహేందర్, రమేష్, కృష్ణ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.


పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

చెట్టు = అమ్మ,
చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

చెత్త ఎలా రోగంగా మారుతుంది:
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.
"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త


## సిపిఎం పార్టీ కల్వకుర్తి కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి



**కల్వకుర్తి, జూలై 4(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి జరిపారు. వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణలో నైజాం సర్కార్ రజాకార్ల ఆకృత్యాలు దుర్మార్గమైన దోపిడీ వ్యవస్థ వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు కొమరయ్య అన్నారు. దొరలు భూస్వాముల దౌర్జన్యాలకు విసిగి వేసారిన సామాన్య ప్రజానీకం గుతుపలు అందుకొని తిరగబడ్డారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా ఆనాడు పది లక్షల భూమి పంపిణీ జరిగిందని అన్నారు. దొడ్డి కొమురయ్య లాంటి నాయకుల స్ఫూర్తితో పెద్ద ఎత్తున గ్రామ గ్రామాన ఆంధ్ర మహాసభ పేరుతో ప్రజలు చైతన్యమై దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ,సిఐటియు మండల కన్వీనర్ N.బాలయ్య ,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్ మరియు ముద్దమల్ల చంద్రయ్య సిఐటియు నాయకులు పర్వతాలు, కృష్ణ, బీరయ్య, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

-వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం



**నల్గొండ, జూలై 4 (తెలంగాణ ఎక్స్‌ప్రెస్)**
స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, సభ్యులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. "వివేకానంద ఆశయాలను నెరవేర్చేందుకు యువత ముందుకు రావాలి" అని నిర్వాహకులు పిలుపునిచ్చారు.


## వాసవీ కాపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు




**కరీంనగర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాజీ సీఎం కొణజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని వాసవీ కాపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ వైశ్య భవనంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకకు కన్నకృష్ణ, జీడిగే సాయి కృష్ణ, చిట్టిమల్ల శ్రీనివాసు, నాగరాజు, శ్రవణ్ కుమార్, స్వప్న, మెహర్ తదితరులు హాజరై నివాళులు అర్పించారు. అనంతరం షీట్లు పంపిణీ చేశారు.

## మహబూబ్ నగర్‌లో టాస్క్ 15వ రీజినల్ సెంటర్ ప్రారంభం

స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల లక్ష్యంగా టాస్క్



**మహబూబ్ నగర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహబూబ్ నగర్ నియోజకవర్గంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) 15వ రీజినల్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టాస్క్– సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, " టాస్క్ రీజినల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ఇంటరాక్షన్ వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం" అని తెలిపారు. పరిశ్రమలు –విద్యాసంస్థల మధ్య సంబంధాలను బలోపేతం చేసి, విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేయడంలో టాస్క్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, టాస్క్ ప్రతినిధుల బృందం పాల్గొన్నారు.

## బాల కార్మికుడి నుంచి డాక్టరేట్ వరకు చింత పరమేష్‌కు ఘన సన్మానం

-కొండనాగుల గ్రామంలో గ్రామస్థుల అభినందన సభ



**బల్మూర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బాల కార్మికుడిగా జీవితం ప్రారంభించి, 14 ఏళ్ల విరామం తర్వాత చదువును కొనసాగించి ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగంలో డాక్టరేట్ పొందిన డాక్టర్ చింత పరమేష్ ను బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామంలో ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సభలో గ్రామ పెద్దలు, యువత, ఉమా మహేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, స్టాఫ్, విద్యావంతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. "పరమేష్ త్యాగం, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శం. మా గ్రామానికి పేరు తెచ్చిన ఘనత ఆయనది" అని గ్రామస్థులు గర్వంగా పేర్కొన్నారు.

## పెద్దపల్లి నుంచి ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణుల

ఎమ్మెల్యే విజయరమణ రావు పిలుపు మేరకు భారీ సమీకరణ




**పెద్దపల్లి, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎల్.బి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళనానికి పెద్దపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ స్థాయి నేతలతో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలన్న ఉద్దేశంతో నియోజకవర్గం నుంచి వాహనాల బృందాలు హైదరాబాద్ బయలుదేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## వంగవీటి మోహన రంగా జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న శంభీపూర్ కృష్ణ



**కుత్బుల్లాపూర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో వంగవీటి మోహన రంగా గారి జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. 'వంగవీటి మోహన రంగా గారు ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమైనవి" అని శంభీపూర్ కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో గాజుల సుజాత, చంద్రగిరి సతీష్, పృథ్వీ, బోనం నాయుడు, మల్లేశ్వర్ రావు, సుధాకర్, లచ్చిబాబు, జైరాం, రంజిత్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి వలలో చిక్కిన మరో రెవెన్యూ అధికారి



**కోటపల్లి, జూలై4(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రెవెన్యూ రికార్డులలో పట్టాధారుడు యొక్క ఆధార్‌ను ఖాతాతో కలపడానికి మరియు సంబంధించిన దస్తావేజును ప్రాసెస్ చేసి దానిని సంబంధిత ఉన్నతాధికారులకు పంపించి తనకు పట్టాధారు పాసు పుస్తకంను జారీ చేయడానికి" అధికారిక సహాయం చేసినందుకు ఫిర్యాదుదారుని నుండి రూ.10,000 లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల తహశీల్దారు వారి కార్యాలయంలోని డిప్యూటీ తహశీల్దారు – ఆకిరెడ్డి నవీన్ కుమార్ మరియు అదే కార్యాలయంలో అటెండర్ గా పని చేస్తూ జబ్బున పడిన తన తండ్రి తరుపున పనిచేస్తున్న– గవిడి అంజన్న ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన సజ్జు బాయ్



**జూలై4(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**వలిగొండ ( ప్రతినిధి)**
యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పంజా సజావర్ అలీ సజ్జు భాయ్ నియామకమైన సందర్భంగా శు క్రవారం వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ ను స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోలు నాగయ్య గౌడ్ యూత్ నాయకులు పలుసం రాజు గౌడ్ లు పాల్గొన్నారు

# జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద బీజేపీ ధర్నా

-వరద ముంపు సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసన




**జమ్మికుంట, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి హౌసింగ్ బోర్డు, అంబేద్కర్ కాలనీ, రామన్నపల్లె, కృష్ణ కాలనీ వంటి ముంపు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు విమర్శించారు. గత నెలలో మున్సిపల్ కమిషనర్‌కు అభివృద్ధి పనులపై వినతి పత్రం ఇచ్చినా స్పందన లేకపోవడంతో, గాంధీ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. “ఇరవై ఏళ్లుగా ప్రభుత్వాలు మారినా ముంపు ప్రాంతాల్లో మార్పు లేదు. మున్సిపల్ కమిషనర్ రెండు ఆర్థిక సంవత్సరాల పన్ను ముందుగానే వసూలు చేసి మూడు కోట్ల రూపాయల నిధులు పొందినా, ముంపు ప్రాంతాల అభివృద్ధికి వినియోగించలేదు” అని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలకు అందుబాటులో లేరని, ఎమ్మెల్యే నిధులు ఖర్చు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, రమా రెడ్డి, కోరే రవి, బచ్చు శివ కుమార్, వేముల జగన్, తుడి రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

బెజ్జంకి క్రాస్ రోడ్డులో 500 వాహనాలకు జెండా ఊపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళనానికి కరీంనగర్ జిల్లా నుంచి భారీగా పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరయ్యారు. మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని మానకొండూర్, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలతో పాటు కరీంనగర్ నగరానికి చెందిన 500 వాహనాల బృందానికి బెజ్జంకి క్రాస్ రోడ్డులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సభకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. శంకరపట్నం మండల శ్రేణులు హుజూరాబాద్, హనుమకొండ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. “సభ విజయవంతం కావాలన్న ఉద్దేశంతో రాష్ట్ర నాయకత్వం భారీ సమీకరణ చేపట్టింది” అని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# హుస్నాబాద్ నియోజకవర్గాన్ని తిరిగి కలిపేందుకు బీజేపీ డిమాండ్

-జిల్లాల పునర్విభజనపై కాంగ్రెస్ మౌనం ఎందని ప్రశ్న



**హుస్నాబాద్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మూడు జిల్లాల్లో చీల్చిన పునర్విభజనపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనంగా ఉండటం ప్రజలకు భారం మోపడమేనని బీజేపీ నేతలు విమర్శించారు. బొమ్మగాని సతీష్, దొడ్డి శ్రీనివాస్, బుక్యా సంపత్ నాయక్ హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర గార్డెన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, “అఖిలపక్ష మద్దతుతో ఉద్యమం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హుస్నాబాద్ పై చర్యలు తీసుకోకపోవడం దారుణం” అని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్, కోహెడ, అక్కనపేట మండలాలను తిరిగి కలిపేందుకు తక్షణమే జీఓ తీసుకురావాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. “అంబేద్కర్ సాక్షిగా చెప్పిన మాటకు నిలబడాలి, లేకపోతే మళ్లీ ఉద్యమానికి సిద్ధం” అని హెచ్చరించారు. ఈ సమావేశంలో వెల్దండి రాజేంద్రప్రసాద్, రాయికంటి చందు, తగరం లక్ష్మణ్, బోగ మహేష్, మల్లం ప్రశాంత్, బైరీ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోపు ఉత్తమ ఉపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోవాలి


**వనపర్తి,జూన్ 4( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకై వనపర్తి జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలోని పనిచేస్తున్న అన్ని కేటగిరిలలోని ఉపాధ్యాయులు “జాతీయ స్థాయి అవార్డు 2025” ఎంపికకై రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వెబ్సైట్ నందు నేరుగా తేది.13.07.2025 లోగా దరఖాస్తు చేసుకోగలరని వనపర్తి జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# కార్యకర్తలే నా బలం, నా బలగం

-కడవరకు కార్యకర్తలతో పాటే

-ఆర్టీసీ బస్సులో కార్యకర్తలతో ఖర్గే సమావేశానికి బయలుదేరిన వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి



**వనపర్తి,జులై 04(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కార్యకర్తలే నా బలం, నా బలగమని...కడవరకు కార్యకర్తలతో పాటే ఉంటానని వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి అన్నారు.తన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో హైదరాబాదులో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు శుక్రవారం ఆయన బస్సు లో బయలుదేరారు.ముందుగా వనపర్తి పట్టణంలో జెండా ఊపి బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు..వనపర్తి మండలానికి కేటాయించిన ఆర్టీసీ బస్సులో తాను ప్రయాణం చేస్తూ కార్యకర్తల మధ్యన తన ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంగా గడిపారు.సెల్ఫీలు తీసుకుంటూ వారితో మాట్లాడుతూ తన ప్రయాణాన్ని కొనసాగించారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

-ఏఐటీయూసీ వనపర్తి శాఖ




**వనపర్తి,జూన్ 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

వనపర్తి సిపిఐ కార్యాలయంలో శుక్రవారం వామపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా కార్యదర్శులు మోష, పుట్టాంజనేయులు టి యు సి ఐ జిల్లా నాయకులు గణేష్ లు మాట్లాడుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ మోడీ పాలనలో కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లుగా అమలు విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన చట్ట ప్రకారం 26 వేలు ఇవ్వాలని పంటలు పండించిన రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని పలు డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్లు తెలిపారు ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాబర్ట్, వ్యవసాయ కార్మిక సంఘం భాష, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి లీల, లక్ష్మి, బాల్య నాయక్, నందిమల్ల రాములు, గట్టయ్య, నిక్సన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే నాయిని కృతజ్ఞతలు

**హనుమకొండ, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన సంవిధాన్ శంఖారావ సభను విజయవంతం చేసిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని పాలన, పార్టీ అంశాలపై గ్రామస్థాయి నేతలకు దిశానిర్దేశం చేశారు. “ఇది కాంగ్రెస్ చరిత్రలో మైలురాయి సభ” అని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్ నియామకం

-కరీంనగర్ జిల్లా కోర్టులో మూడు సంవత్సరాల పదవీకాలం



**కరీంనగర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది మల్యాల ప్రతాప్ ను కరీంనగర్ జిల్లా కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తెలంగాణ ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల పదవీకాలంలో పోలీసు శాఖ తరఫున నమోదైన క్రిమినల్ కేసులను ఆయన వాదించనున్నారు. నియామక సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ఇతర న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖర్గే సభకు భారీ కాన్వాయ్‌తో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జూలై 4(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే హాజరయ్యారు. ఆయనకు ఘన స్వాగతం తెలిపేందుకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పద్మనగర్ కాంగ్రెస్ కార్యాలయం నుంచి భారీ కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. “రైతులకు బాసటగా, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి చేస్తోంది” అని ఆయన పేర్కొన్నారు.

# ఖర్గే సభకు వరంగల్ పశ్చిమ నుంచి భారీగా తరలిన శ్రేణులు




**వరంగల్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సంవిధాన్ శంఖారావ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశంతో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.

# పశువులు మేపిన బాలుడి విజయం

పీహెచ్డీ సాధించిన పరమేష్‌ను సత్కరించిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పశువులు మేపుతూ విద్యను అభ్యసించి పీహెచ్డీ పట్టా సాధించిన కొండనాగుల గ్రామానికి చెందిన పరమేష్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శాలువాతో సత్కరించి అభినందించారు. 14 ఏళ్ల వయసులో ఏడో తరగతిలో చేరిన పరమేష్, బ్రిడ్జ్ కోర్స్ ద్వారా విద్యను కొనసాగించి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ పూర్తి చేశారు. ‘చదువుకు దూరంగా ఉన్న యువతకు పరమేష్ జీవితం స్ఫూర్తిదాయకం. అవకాశాలు అన్వేషిస్తే ప్రతిభ వెలుగులోకి వస్తుంది” అని కలెక్టర్ ప్రశంసించారు. పరమేష్ విద్యా ప్రయాణం జిల్లాలో విద్యాపరంగా మార్గనిర్దేశకంగా నిలుస్తుందని, ప్రేరణ తరగతుల ద్వారా యువతకు సేవలు అందించనున్నట్లు తెలిపారు.

# శ్రీధర్ బాబు పర్యటనకు మంథనిలో భారీ ఏర్పాట్లు

–నేడు వికాస పనులకు శంకుస్థాపన, పలు సేవా కార్యక్రమాలు



మంథని, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేడు మంథని నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8:30 గంటలకు జూనియర్ కాలేజీ మైదానంలో 35 లక్షలతో సింథటిక్ టెన్నిస్ కోర్ట్, 10 లక్షలతో చిల్డ్రన్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుంది. తదుపరి, బోయిన్‌పేట ఎకో పార్క్ లో 12 లక్షలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్ ప్రారంభోత్సవం, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో 650 డ్యూయల్ డెస్క్‌లు, 58 లక్షలతో డిజిటల్ క్లాస్‌రూమ్, లైబ్రరీ ప్రారంభం జరుగుతుంది. రావుల చెరువు కట్ట వద్ద 4.05 కోట్లతో, అయ్యగారి చెరువు వద్ద 2.99 కోట్లతో బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన జరుగుతుంది. పోచమ్మవాడ పాలకేంద్రం వద్ద ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రం, ఫుడ్ స్టోర్స్ ప్రారంభం, బ్రహ్మ తీర్థముక్తిదామం ప్రారంభోత్సవం కూడా జరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు గంగపురి లో 2.55 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

# సామాజిక న్యాయ సమర భేరి సభకు తరలిన యువజన కాంగ్రెస్



హైదరాబాద్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈరోజు సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయ సమర భేరి బహిరంగ సభకు హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాంతాల శివారెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు.

# బండి సంజయ్ పుట్టినరోజు కానుకగా 20 వేల సైకిళ్ల పంపిణీ

–టెన్త్ విద్యార్థులకు రవాణా సౌలభ్యం కోసం వినూత్న కార్యక్రమం



కరీంనగర్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు (జూలై 11) సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20 వేల సైకిళ్లను ప్రధాని మోదీ కానుకగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు రవాణా సౌలభ్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే 5 వేల సైకిళ్లు కరీంనగర్‌కు చేరగా, జూలై 8 లేదా 9న తొలి దశ పంపిణీ ప్రారంభం కానుంది. మిగిలిన సైకిళ్లు కూడా మండలాల, మున్సిపాలిటీల, గ్రామ పంచాయతీల వారీగా పంపిణీ చేయనున్నారు. ఒక్కో సైకిల్ 4,000 ఖర్చుతో కొనుగోలు చేయగా, రాడ్‌పై మోదీ, బండి సంజయ్ చిత్రాలు ముద్రించనున్నారు. పేద కుటుంబాల విద్యార్థులు స్కూల్‌కు వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా స్పెషల్ క్లాస్‌లకు హాజరయ్యే టెన్త్ విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలపై ఆకస్మిక తనిఖీ

ఆహార పదార్థాలు, శుభ్రతపై సమీక్ష



మాడుగుల, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మాడుగుల మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, వంట పాత్రల శుభ్రతను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై సమయపాలన, విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు, శుభ్రతపై సూచనలు ఇచ్చారు.


# "సామాజిక న్యాయ సమర భేరీ" కాదు "అన్యాయ సమర భేరీ" అని పేరు మార్చాలి

–కాంగ్రెస్ సభపై బండి సంజయ్ విమర్శలు, వేములవాడలో అభివృద్ధి పనులకు శ్రీకారం



వేములవాడ, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
"50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీకి ప్రధాని పదవి ఇచ్చారా? సీఎం పదవి కల్పించారా?" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. "బీసీలకు న్యాయం చేయలేకపోయిన పార్టీకి 'సామాజిక న్యాయ సమర భేరీ' సభ పెట్టే హక్కు లేదు. సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరీ'గా మార్చుకోవాలి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వేములవాడ లోమరిమడ్ల గ్రామంలో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధికి ఎంపీ నిధులతో సోలార్ ప్లాంట్లు, డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి, పాఠశాల సమస్యలపై అధ్యాపకుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.'బీజేపీ అధికారంలోకి వచ్చాక బీసీని ప్రధాని చేశాం. దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన నేతలను రాష్ట్రపతులుగా చేసిన ఘనత బీజేపీదే. కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబీసీలు, 12 మంది దళితులు, 8 మంది మహిళలకు స్థానం కల్పించాం" అని తెలిపారు. "తెలంగాణలో 50 శాతం బీసీ జనాభా ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్‌లో వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు" అని విమర్శించారు. యూరియా కొరత అంశంపై మాట్లాడుతూ, "తెలంగాణకు గత సీజన్‌లో 9 లక్షల టన్నుల అవసరానికి 12 లక్షల టన్నులు యూరియా ఇచ్చాం. అదనంగా ఇచ్చిన యూరియా ఎక్కడికి పోయిందో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి" అని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనను కేంద్రం సానుకూలంగా పరిశీలిస్తోందని తెలిపారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వినియోగంపై వివాదం









–బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు వేదికగా మారిందని బీజేపీ ఆరోపణ





గజ్వేల్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా వాడుతున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ శాఖ ఆరోపించింది. బీఆర్ఎస్ నేత ప్రతాప్ రెడ్డి అక్కడ మీటింగులు, ప్రెస్ మీట్‌లు, బర్త్‌డే వేడుకలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన అనంతరం విలేకరుల సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రజలకు ఉపయోగపడాల్సిన క్యాంప్ కార్యాలయం గెస్ట్ హౌస్‌గా మారింది. అధికారులు చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా, బీజేవైఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ శాఖ మరింత చురుకుగా ఉండాలి

–అర్హులకే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశం



నాగర్‌కర్నూల్, జూలై 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా రెవెన్యూ అధికారులు తమ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుల పరిష్కారం, భూసేకరణ, భూ భారతి చట్టం, రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి వంటి అంశాలపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. "వేగం, నాణ్యత, పారదర్శకతతో సేవలు అందించాలి. ప్రజలతో మమేకమై, చట్టబద్ధంగా పని చేయాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు. భూభారతి సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితిని సమీక్షించి, నోటీసులు పంపించి అర్హుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి అని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.




# విశ్వంభర'లో ఊహించని ట్విస్ట్..

## చిరు పాటనే రీమిక్స్ చేయబోతున్న మేకర్స్?

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది.తాజా సమాచారం ప్రకారం, చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# కన్నప్ప కోసం..

## శారీరకంగా ఎంతో కష్టపడ్డా

శ్రీ విష్ణు ఓం భీం భుష్ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకులను అలరించింది తమిళ ముద్దుగమ్మ ప్రీతి ముకుందన్ . ఆపై కెవిన్‌తో స్టార్ చిత్రంతో నటి గాను గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు ఇటీవల కన్నప్ప సినిమాతో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. ఆ సినిమాలో ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్‌లో చివరకి వరకు కనిపించిన ఈ భామ నటనతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా మూవీలోని పాటలు అందులోని డ్రెస్సింగ్‌తో టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. చాలాకాలం సోషల్ మీడియాను షేక్ చేసింది కూడా.ఇదిలాఉంటే.. సినిమా టీజర్ రిలీజ్ సమయంలో ఏడాది క్రితం కనిపించిన ఈ చెన్నై చిన్నది ఆపై మళ్లీ ఇంతవరకు కనిపించిన దాఖాలాలు లేవు. దేశమంతా నిర్వహించిన సినిమా ఈవెంట్లలో ప్రధానంగా హైదరాబాద్ ప్రీ రిలీజ్‌లోనూ హీరో, పలువురు నటులు సందడి చేసినప్పటికీ హీరోయిన్ దర్శణం ఇవ్వలేదు. దాంతో మేకర్స్‌తో ఎదో ఇష్యూలు వచ్చాయని న్యూస్ వైరల్ అయింది. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదల కావడం మంచి విజయం సాధించడం చకచకా జరిగిపోయాయి.ఈ సందర్భంగా అనేక మంది ప్రీతి నటనను మెచ్చుకుంటూ ప్రశంసలతో ముంచెత్తుతుండడంతో అమ్మడి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. దాంతో ప్రీతి అందరికీ థ్యాంక్స్ చెబుతూ తన అనుభవాలను చెబుతూ ఓ పోస్ట్ పెట్టింది.ఆరు నెలలు ఆ పాత్ర కోసం శారీరకంగా ఎంతో కష్టపడ్డానని, ఇప్పుడు వచ్చిన ఫలితం ఎతో గొప్పగా ఉందని తెలిపింది. అయితే అందులో కన్నప్ప సినిమాను, నటుల పేర్లను ఎక్కడా ప్రస్తావించకుండా తన గురించి మాత్రమే చెప్పడంతో ఆ యూనిట్‌కు, ప్రీతి మధ్య సమ్‌థింగ్ ఏదో జరిగిందనే వార్తలకు బలం చేకూరినట్లైంది.అయితే.. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ కన్నప్పసినిమా తరహా దుస్తులను ధరించి రకారకాల భంగిమలతో హొయలు పోతూ హంగామా చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్‌లో ఉండగా టాలీవుడ్, బాలీవుడ్ ఈ అమ్మడికి మరిన్ని ఛాన్సలు ఇవ్వాలంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు. ప్రీతి కొత్త ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి.



# పాయల్ రాజ్ పుత్ సైలెంట్ అయ్యిందే..

## ఆఫర్స్ రావడం లేదా..? గ్యాప్ తీసుకుందా..?

పాయల్ రాజ్ పుత్.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. యంగ్ హీరో కార్తికేయ సరసన ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది. తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపించింది. ఫస్ట్ మూవీ హిట్టైనా ఆ తర్వాత మాత్రం వరుసగా నిరాశపరిచాయి. ఎన్టీఆర్: కథానాయకుడు,RDXలవ్, వెంకీమామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించింది. కానీ వీటిలో మంగళవారం సినిమా తప్ప మిగిలినవేవి హిట్ కాలేదు. తెలుగుతోపాటు కన్నడ, పంజాబీలో పలు చిత్రాల్లో నటించింది. కానీ అక్కడ సైతం నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. అందాల ఆరబోతతో కుర్రకారును కవ్విస్తుంది పాయల్ రాజ్ పుత్. అందంతో పాటు నటనకు మంచి మార్కులు పడ్డప్పటికీ ఈ చిన్నదానికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. దాంతో సోషల్ మీడియాలోనే ఎక్కువగా సందడి చేస్తుంది ఈ చిన్నది. ఈ క్రమంలోనే కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కవ్విస్తున్నాయి.





# అనుష్క 'ఘాటీ'

## విడుదల మళ్ళీ వాయిదా?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే సూచనలు మళ్లీ కనిపిస్తున్నాయి. గతంలో 'వేదం' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని మొదట ఏప్రిల్ 18న విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత, మేకర్స్ అధికారికంగా జులై 11న సినిమాను విడుదల చేస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే షూటింగ్ కూడా పూర్తి చేశారు.అయితే, తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో, 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే అవకాశం ఉందని.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుందని యూనిట్ వర్గాలు వెల్లడించాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కొత్త విడుదల తేదీగా ఆగస్టు 27ను నిర్మాతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అనుష్క అభిమానులు 'ఘాటీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, సినిమా విడుదల ఎప్పుడు జరుగుతుందో వేచి చూడాలి.